# హిస్టీరియా

"ఉరిబెట్టుకో, జానెడు తాడు వురిబెట్టుకో, చాలీ చాలని తాడు వురిబెట్టుకో, ఊరుకోకపోతే వురిబెట్టుకో" అట్లా అంటున్నది సూర్యకాంతం.

అక్కడనించి లేచిపోయింది కళావతి, చీరలమీద పెయింటింగ్ నేర్చుకోవాలని వచ్చిన లవంగ్ సామాగ్రి అంతా ఒక ట్రేలో సర్ది కళావతి వెళ్ళినవేపే వెళ్ళింది.

వాళ్ళు వెళ్ళినవేపే చూసింది సూర్యకాంతం, అటుగా వెళ్ళింది. ఆమె రావటం చూసిన లవంగ్ తలుపుమూసి గడియ పైకి నెట్టింది.

వెనుదిరిగి వస్తు అన్నది, అంత భయమేమిటోయీ! కళా! మాటకుమాట అంటే చలేవూ? యేడుస్తావేం? చాతగాని తనం కాదటీ? చాపమీదకూచుని ఫ్రేమ్ అందుకున్నది, పెయింట్ వేయాలి.

యేడవలేక నవ్వుతున్నానోయీ! 'మాటకు మాట తెగులూ నీటికి నాచు తెగులూ' అని సామెత. తెగించి యెదురు తిరిగి అన్నా మొండిగా సమాధానమిస్తుంది, తెలివిగానే అంటిస్తుంది మాటలు, తన పక్షం పలికేవారున్నారని తెలుసు. చేతనైతే వెళ్ళిపోయి వేరే వుండగలగాలి దానికి ధైర్యం చాలటం లేదు. కళ్ళు తుడుచుకున్నది.

బిడ్డలతల్లిని అలా అంటుంటే మీ వాళ్ళెట్లా వూరుకుంటా రోయీ? అదేం న్యాయం? పోనీ డాక్టరుకి చూపించక

పోయారూ? మరీ మితిమీరి పోవటం లేదూ? ఈ కర్పూర తైలమూ, పెయింట్సూ గట్టిబడుతున్నాయి. ఇది చూపించు పూర్తి చేస్తా. అయిపోతాయి. నువ్వు వేసిన చీర అంచులు లతలూ తీగలూ యెంత అందంగా కుదిరాయో! ఫ్రేము పట్టుకుని కళావతి దగ్గరకి జరిగింది లవంగ్.

చూపించారు, అది షట్టీ హిస్టీరియా, కొంతమందికి జన్మతః వస్తుంది. దాన్ని లెక్కజేయరాదు, వాళ్ళనేవన్నీ సీరియస్‌గా తీసుకోరాదు, అతివాగుడు కింద తీసిపారేయాలి, అదేమంత ప్రమాదకరమైన వ్యాధి గాదు, హాని చేయదు అన్నాడు డాక్టరు. ఇంట్లో అంతా ఆ డాక్టరుకి వత్తాసు పలికారు. వేరేవున్నా అక్కడికీ వస్తుందేమో! ఆ అద్దె ఓ దండగ అని చూస్తున్నా, చూడు ఈ దానిమ్మపూవుమీద యీ రంగు సున్నితంగా బ్రష్ కదిలిస్తు వెళ్ళాలి, ఇంద ఫ్రేమ్ అందించింది కళావతి.

అదీ నిజమే కళా, 'పింగళాం పేకి' అని ఒక కథ వున్నది, విన్నావా? డిజైన్ మీద కుంచె సుతారంగా కదిలిస్తు అన్నది లవంగ్.

వినలేదు, చెప్పు, జాగర్త డిజైన్ దాటుతున్నావు, తైలం అయిపోయినట్టున్నదే, నా దగ్గరున్నది తెస్తా వుండు, కళావతి లేవబోయింది.

వద్దు కూచో అయిపోయింది, కొత్త సీసా తెరవకు, యెంత బావుందో డిజైన్, ఒక కుటుంబముండేది, వారింట్లో ఒక స్త్రీ

వుండేది, శాన్నాళ్ళనించీ వున్నది, ఆమె వయస్సు వూహించ లేరు, కాయపారు మనిషి, అలుపు యెరగకుండా పనిచేస్తుంది, కాని దయ్యపు తిండి, ఆవిడని చూస్తేనే యింటిలో అందరికీ భయం, యెదురు చెప్పరు, హాని యేమీ చేయదు గదా అని భరించేవారు, చూపు గూడా దయ్యపు చూపే, యే భావమూ వ్యక్తం చేయని చూపు, ఇది కావాలీ అని యేమీ అడగదు, అలా ఆమెతో కాలక్షేపం చేస్తుండగా, ఇంటి కోడలు కొడుకును గన్నది, పింగళాం పేకి చాలా సహాయపడుతూ అన్నీ అందించింది, నవ్వదూ, యాడవదూ, కోపగించదూ, ఇల్లు విడిచి యెక్కడకీ వెళ్ళదు, పురిటాలుకి ఆరో రోజు వచ్చింది, మధ్యాన్నం పచ్చం తిన్నది, తినగానే నిద్రపోతే, అన్నం అరక్క, నీరు పట్టుతుంది, మొహం వుబ్బరిస్తుంది, అందుకని కోడలు నిద్రపోకుండా, పింగళాం పేకి గడపవద్ద కూచున్నది, కావిలి కాస్తు చిన్ననాటి అనుభవాలు చెపుతున్నది. తన మొగుడెట్లా పోయిందీ వర్ణించి, అర్ధరాత్రి శవానికి దహనక్రియలు చేశారని చెప్పింది, బాలింతకి ఒళ్ళు గగుర్పొడిచింది.

ఈవిడ మనిషి కాదేమో అనుకున్నది, భయంకరమైన కథలు చెపుతుందేం? దైవం గుర్తు రాడా యేం? శివభక్త చరితము యెంత బావుంటుంది. భక్తమల్లమ్మ, కన్నప్ప భక్తి, వాటినిచూసే సతీసక్కూభాయీ, చక్రధారీ తీశారేమో! అనుకున్నది కోడలు, కాని 'కథలుచాల్లే నోరుమూసుకో' అన లేకపోయింది.

మరునాడు రాత్రి పాలుతాగి యేమీ తినలేను ఆకలి లేదన్నది కోడలు. నిద్ర వస్తున్నది. గది తలుపులు తీసే

వున్నాయి. ప్రమిదలో దీపం వెలుగుతున్నది. నిండా అముదం పోశారు. ఒక రాత్రివేళ మెళుకువ వచ్చింది బాలింతకి. దీపంలో చమురు చాలకనేమో తగ్గిపోయింది. బాలింత లేవలేక పోయి, బిడ్డను దగ్గరగా తీసుకుని పాతచీర కప్పింది. దీపపు పురుగువాలి కుట్టిందంటే బొబ్బయెక్కుతుంది. నిద్రబట్టక కళ్ళు విప్పింది బాలింత. పింగళాంపేకి గడప దగ్గరగా కూచుని కని పించింది. ఇప్పుడెందుకూ తోడూ? అనుకున్నది బాలింత. దీపం మినుకుమినుకు మంటున్నది. ఆరిపోయేట్టున్నది. కిటికీ లోంచి గాలికొడుతున్నది. కిటికీరెక్క ఆడుతున్నది. బాలింత చూస్తున్నది. దుప్పటి కప్పుకున్నది. చూస్తుండగా పింగళాం పేకీ తననాలుక జాపి, పొడుగ్గాచేసి, దీపం యెగసన దోసింది. తైలమున్నది. కొడిగట్టబోయే దీపం పెద్దగావెలిగింది. పింగ ళాంపేకి తన నాలుకలోపలికి లాక్కున్నది. యెప్పటిలాగే కని పించింది. కాని బాలింత అరవనుగూడ అరవలేక భయంతో కళ్ళు మూసుకొని నిద్ర నటించింది. అలసటవల్ల తెల్లారు జా మున నిజంగానే మంచి నిద్ర బట్టింది.

తెల్లారింది. పదిరోజులూ గడిచాయి. పదకొండోరోజు స్నానమైంది. బాలింత తనవాళ్ళతో తాను చూసిందిచెప్పింది అంతరికి అనుమానమూ. భయమూ పట్టుకున్నాయి. బాగా ఆలోచించారు.

ఒకరోజు పింగళాం పేకిని బాగా మేపారు. తినేవాటిలో మత్తు కలిపారు. రాత్రికి బాగానిద్ర బోయింది.

తెల్లారి లేచిచూస్తేయిల్లుఖాళీ. యెవరూలేరు. సామానూ లేదు. గొడ్లూలేవు. కోళ్ళూలేవు, దొడ్డంతా తిరిగింది.

యెక్కడికి మారారో తెలును కున్నది,

ఆమె బంధువులున వ్వుకుంటూ భోజనాలు కానిస్తున్నారు ప్రాణంహాయిగా వున్నది అంటున్నదొకామె.

ఇదుగోనర్రా ! తోలుమరచిపోయి వచ్చేశారు, పొత్రం రోకలీ అన్నీ తెచ్చేసు కున్నారు, రోలులేక దంపుకోవటానికి, రుబ్బుకోవటానికీ యిబ్బంది పడతారని తెచ్చాను,' అని వీధి వాకిలిముందు నిలబడి కనిపించింది పింగళాంపేకి,

చీరకొంగు చుట్టచుట్టి నెత్తిమీద పెట్టుకుని, దానిమీద పెద్ద రాతిరోలు పెట్టుకుని వచ్చేసింది చాలాదూరం,

నోళ్ళు తెరిచి కళ్ళప్పగించి అందరూ బిగుసుకు పోయారు. అమ్మయో ? అంతపెద్దరోలు ! పదితరాలనాటిది, తానేనెత్తి కెత్తు కున్నదా? పదిమంది కలిసి యెత్తలేరే !

ఆదోయీ కథ అని నవ్వింది లవంగ్ నేనుపోతా! డిజైను పూర్తి అయింది, సీసాలలో పెయింటూ అయిపోయింది. ఇక నాస్వంతంగా ఒక డిజైన్‌వేసి దానికి రంగువేసి తెచ్చిచూపిస్తా అన్నది లవంగ్.

యేదైనా వింటే, వినిపించుకుంటే, ఆచరిస్తే యేదైనా చేయచ్చు, మోసంచేసి యెటోపోయి, యోగాక్లాస్‌కి వెళ్లొచ్చానని చెప్పి నవ్వుతుంది. ధృతరాష్ట్రుడేం విన్నాడూ. పుట్టుగుడ్డి.

మామా ! రాజ్యంనీది. పాండు మహారాజు ధర్మబుద్ధిగలవాడై, ఇంద్రియ వైకల్యం గలనీవు రాజ్యానికనర్హుడవైనా, నీ మీదగౌరవముంచి, రాజ్యం పంచియిస్తావని నమ్మకముంచి నీ కప్పగించి వెళ్లాడు, తమ్ముని అర్ధరాజ్యం తమ్ముని బిడ్డల

కీయి. అంతేగాక మామా జూదమాడినప్పుడు వొప్పందం చేసు కున్నారు అజ్ఞాతవాసంలో వుండగా గుర్తిస్తే మళ్లా వన్నెండే ళ్ళరణ్యవాసం కాని మామా అజ్ఞాతవాసంలో వుండగా పాండు పుత్రులను మీరు గుర్తించలేదు. అజ్ఞాతవానం గడువు తీరి పోయింది. మామా! ఒప్పందం ప్రకారం వారిరాజ్యం వారి కప్పగించు, అన్నాడు కృష్ణపరమాత్మ కాని పుట్టుగుడ్డి వినలేదు.

అడవులలో కాలంగడపటం చేతనైంది. విరటుడున్నాడు వియ్యంకుడైనాడు. అక్కడేవుంటే బాగుంటుంది. భాగంయివ్వ గానే యేమున్నదీ ? మళ్ళా కొట్టుకుంటారు. దీనికి అంతె క్కడ ? వృథా జనక్షయమెందుకు. యుద్ధం వద్దు. అని చెప్పు, అన్నాడు పుట్టుగుడ్డి.

"అలాగే యీామే తాను బాగుపడదు. ఇతరులను బాగు పడనీయదు. అక్కడ అర్ధరాజ్యం కీలకమైతే యిక్కడ ఆస్తి కీలకం." అని లేచింది కళావతి.

'మా యింటికి రా కళా ! నాదగ్గరుండు,"

"చాలా థాంక్స్ లవంగ్, నాతోపాటునువ్వూ మాటలు పడతావు."

నేను తిరిగి అనగలను. నాకేమీ బంధువుగాదు.

అన్నకొద్దీ రెచ్చి పోతుంది. మొండిగావాదిస్తుంది.

"చూద్దాం" లవంగ్ తల వూపుతూ వెళ్ళిపోయింది.

## 2

ఇంట్లో అందరూ తిరుపతి వెళ్లారు. తలనీలాలు యిస్తామని మొక్కుకున్నారు. ఆ మొక్కు తీర్చాలిట ఇంట్లోవాళ్ళు తిరుపతి ప్రయాణం వెడుతున్న సమయంలో సూర్యకాంతం యిరుగు పొరుగు స్నేహితురాళ్లతో పిక్నిక్కి వెళ్ళింది. వన భోజనం చేయాలిట. ఇది లేకపోవటం మరీమంచిది అనుకుని మూటాముల్లెతో వెళ్ళిపోయారు. వనభోజనం కానిచ్చి, సూర్యకాంతం యింటికి వచ్చింది. ఇంట్లో సందడిలేదు.

యేరీ అంతా! యెటెళ్లారూ? అనడిగింది.

కళావతి కూరతరుగుతున్నది. యేమో అన్నది.

కూచి తెలిసే చెప్పటం లేదు. నీకు చెప్పకుండా వెళ్లారంటావా? అని రెట్టించింది,

కళావతి పనిచేస్తూ వంటచేస్తూ దొడ్లోకి యింట్లోకి తిరుగుతూ అన్నది, నువ్వు వెళ్లేప్పుడు నాతో చెప్పి వెళ్లావా? అట్లాగే వాళ్లూను, వారి చిత్తం వారిది,

కూడా తిరుగుతూ ప్రశ్నిస్తూనే వున్నది సూర్యకాంతం మద్యాన్నమైంది. కళావతి రవ్వడిసి రంగుదారాలతో తెల్లని గుడ్డమీద పూలుకుడు తున్నది, రంగుదారాలున్నాయి.

యేం బావుందాకుట్టూ? యెవరు నేర్పారూ? వులిపిరి కాగితంతో డిజైన్‌తీసి కార్బన్ పేపరుమీదపెట్టి పెన్సిల్‌తోగీస్తే గుడ్డమీద డిజైన్ వడుతుంది.' మీదకువంగి కుట్టుచూస్తూ అన్నది సూర్యకాంతం.

అవన్నీ చేయలేక యేదో కుడుతున్నాను. నువ్వు వేరే లాంగ్‌క్లాత్‌మీద డిజైన్‌వేసి కుట్టుకో. అదుగో పరాకఫ్రేమ్ " దారమెక్కిస్తూ అన్నది.

"నువ్వు చెప్పలేదనే చూస్తున్నా. నీ స్నేహితురాలి పాటికి రావాలే, రాలేదేం? కూరల దుకాణం పెట్టబోతున్నట్టు కూరల గురించి మాట్లాడుకోరూ? దూరంగా జరిగింది సూర్య కాంతం. జుట్టు విరబోసి వున్నది. జుట్టు నేలకాను తున్నది. తేనెరంగుకళ్లు.

లవంగ్ రానేవచ్చింది. మిట్ట మధ్యాన్నమైంది. వాళ్ళా యనకు రాలీకంపెనీలో వుద్యోగం. సాయంకాలం గానిరాడు. కూతురు వుయ్యాల్లో మంచినిద్రబోతున్నది. త్వరగావెల్దామనే వచ్చింది లవంగ్.

"కళా ! నా స్వంతంగా డిజైన్‌వేసి చిన్న గౌనుగుడ్డకు అంచుల వెంబడి పెయింట్‌వేశాను. నీకుచూపిద్దామని తెచ్చాను. చూస్తావా? కచ్‌వర్క్ నేర్పుతానంటివే. పటోరీలు కొన్నాను. గౌను ముందువేపు కుడతాను. అదీ నేర్పాలి" అని కూచున్నది కళావతి కెదురుగా

కళావతి భయంగా చూసింది. కళ్ళతో వారించింది తర్వాతచెప్తాలేఅని అభినయించింది. సూర్యకాంతం మొహం రంగు మారటం చూసింది. కాని లవంగ్ అర్ధం చేసుకోలేదు. తివాసీమీద చీరవుంచింది. సంచీలోంచి గౌనుగుడ్డతీస్తూ సూర్యకాంతాన్ని చూసింది. తెలివిగల మొహం అందమైన, తీరైనమొహం అనుకుంటుండగా, సూర్యకాంతం అందంగా

నవ్వింది. మాటలు కలిపింది. లవంగ్ సమాధానమిచ్చింది. అనుమానం కలగనేలేదు.

ఒకమ్మాయి సపోటాలు పెద్దవి, తీయనివి. పాలసపోట కొనరా ? అమ్మా అంటూ వరండాలో తట్ట నేలమీదదింపి, స్త్రంఖానికానుకుని నెత్తిమీదికుదురు కిందపుంచింది. కాసిని మంచినీళ్ళు పోయరూ? నోరెండిపోయింది. వడగాడ్పు కొడుతున్నాది." అనడిగింది

కళావతిలేచి, చల్లని నీళ్ళు కుండలోవితెచ్చి యిచ్చింది. ఆ అమ్మాయి చెంబుఎత్తి చేతులో పోసుకుంటూతాగి చెంబు బోర్లించింది.

లవంగ్ లేచివెళ్ళి సపోటాలు చూసింది.

'ఒకటి ఒలిచిస్తా తినిచూసే కొనమ్మా ! బాగా మెగ్గినాకే దొరకాయలే కోశాము. తొడిమచూస్తే తెలుస్తుంది. తొక్క ఒలిచి యిచ్చింది అమ్మి. లవంగ్ తిన్నది. చాలాతీపి.

"కళా కాసిని తీసుకుంటున్నా. పాపం యెర్రనెండలో తిరుగుతున్నదా అమ్మాయి. అన్నది.

అమ్మి మంచివియేరి నేలమీదుంచు తున్నది. లవంగ్ ఆరువళ్ళు సూర్యకాంతం ముందుంచింది. పన్నెండువళ్ళు సూర్యకాంతం ముందుంచింది. పన్నెండువళ్ళు అనార్కలిలో మూట కట్టింది. ఆరువళ్ళు కాగితంమీదుంచి బల్లమీదుంచింది.

యెంత ? అన్నది.

పండు రూపాయి అన్నదా అమ్మి

మారు మాటాడకుండా డబ్బు అందించింది లవంగ్. అమ్మితట్ట యెత్తుకుని వెళ్ళిపోయింది.

కళా ! మంచి వంకాయలు ముదిరిన వాటితో ఉవజాయ పెడతారంటే నేర్చావోయీ. చాలా రుచిగా కుదిరింది. ఘుమ ఘుమ లాడుతున్నది. టొమాటో ఆవకాయా సులభ మేనుట మరోసారి చూపిస్తా నన్నది నా ఫ్రెండ్ మలయవతి. ఉసిరిక ఆవకాయ పెట్టిందిట. సీసాలోవుంచి కొంచెం తెచ్చింది. అదీ బాగున్నది. ఇంగువవేసింది. మిరపపళ్లతోనూ పెట్టింది. విచిత్రంగా లేదూ ? అదీ నేరుస్తా అంటున్నది లవంగ్.

ఊరగాయల వ్యాపారం పెడతారా మీరిద్దరూ మార్కెటింగ్‌పచ్చా ? అది చేతకాకపోతే నష్టమే. ప్రియా పచ్చళ్ళు గుంటూరు పచ్చళ్లు, సురుచి ఊరగాయలూ, హోమ్ ఫుడ్స్ గృహకల్ప ఊరగాయలూ, అలా వచ్చేశాయిగా. మీరేమని పేరు పెడతారు? కళా పచ్చళ్లూ, లవంగ్ ఊరగాయలూ అని పెడతారా ? అన్నది సూర్యకాంతం. నాల్గు సపోటాలు ఒలిచి తినేసింది.

అహా ! సూర్యకాంతం. ఊరగాయలు అని పెడతాము అన్నది లవంగ్. నవ్వుతూ చూసింది.

కళా భయపడి పోయింది. ఊరుకోండి. సరసము విరసము కొరకే అన్నారు. వింటూ వుండి పోండి. అని హెచ్చరించింది.

కాని లవంగ్ నవ్వేసింది. నేనేం తప్పుమాటన్నాను. అన్నది.

నీ బజ్జెగొంతూ, బజ్జితో కల్లేజడా, పొడుగ్గావున్నావుగానీ, మేకకు చీరకట్టినట్టుంటావు. నువ్వా నన్ను గెలిచేసేది. అని లేచింది సూర్యకాంతం.

"అకాస్తకే వుడుకుమోత్తనం. అనేవాళ్ళు పడటం నేర్చుకుని మరీ అనాలి. మీరు కుక్క మొరిగినట్టు మొరగటంలా? అన్నది లవ గ్,

నేను కుక్కనా ? కుక్క నక్క, చెక్క నక్క పిక్క చొక్క లక్క. నేనూ చదువు వెలిగించా ధగధగా.

యేదీ అలా కనబడటం లేదు. చదువుకువుంటే మందు తీసుకోరా? యోగా క్లాసెస్‌కి వెళ్ళరా? వెళ్తే మేలేగాని హాని జరగదే. అన్నది లవంగ్.

పేరుకు తగ్గట్టున్నావు. లవంగమా యాలక్కాయా? నీ పేరు. కాకి ముక్కులల్లే వేళ్ళూ, రోజూ యెందుకొస్తున్నావూ అంట ఒక మొగుడు చాలకనా? నీ మొగుడు నీకు నచ్చలేదేమో, గొడుగు నెత్తిమీద గొడుగుడేట్టు పట్టుకుని, "ఛికు ఛికూ ఛిక్. ఛికు ఛికూ ఛిక్ అని నడుస్తూ అచితూచి అడుగులేస్తూ రోజూ ఒకే మాస్టరు ఒకే టైమ్‌కి వెళ్తాడాఫీస్‌కి. గడియారమక్కర్లా యింక నీ మొగుడు కంటబడగానే టైమ్ తెలిసిపోతుంది. నువెందు కెళ్ళవూ యోగాభ్యాసానికీ ? అరంగు వదిలించి యేలక్కాయ రంగు తెప్పిస్తారు. మట్ట నుదురూ, పొట్టముక్కూ గుంటకళ్లూ దొప్పచెవులూ, దోనెకడుపూ, నువా నన్ను గెలిచేసేదీ ? యేదీ నన్నంటివే. నువు పడగలవా ? ఇవిగో నీ ఫ్రూట్స్. అంటూనే సపోటాలందుకుని గురిచూసి లవంగ్ మొహం మీదికి విసిరింది. అవి చిట్లి చీరంతా ఖరాబయింది.

ముష్టిదాన్నను కున్నావా? నీవీరముష్టి నాకలవాటులేదు. గొగ్గివళ్ళూ, పారవళ్ళూ లేవునాకు, పొరవిత్తనాలల్లే వళ్ళూ నువ్వూ, మవ్వే తినవన్నీ పొట్ట పగిలేట్టు. అంటూనేముందు కొచ్చింది.

లవంగ్ మొదట నివ్వెర పోయింది. కళ్ళవెంట నీళ్ళు వచ్చినై, వెర్రిచూపులు చూసింది, లేవలేక పోయింది. నోరు విప్పలేకపోయింది.

కళావతి గబిక్కిన లేచి, దగ్గర్లో వున్న వీ, గాజుగ్లాసులూ చిన్న స్టీల్ బిందె నీళ్ల దీ, కుర్చీలూ వీధిలోకి విసిరేయసాగింది. నీళ్ల బకెట్ తెచ్చి నెత్తిన బోర్లించు కున్నది. నేలంతానీళ్ళ మయం, కిటికీల్లోవన్నీ కింద బడేస్తుండగా సూర్యకాంతం పెద్దకళ్లు చేసి చూసింది.

నేపోతున్నాలే, యింకేంపగలగొట్టకు. అంటూఅందంగా నవ్వి జుట్టు ముడేసుకుని పమిట దిద్దుకున్నది. "మీరూ మాట పడలేరని ఋజువుచేసాను. మీరిద్దరూగూడా యోగా క్లాసెస్‌కి నాతోరండి. అని నవ్వుతున్నది.

కళావతి నేరుగావెళ్లి సిరెంజ్‌తెచ్చి ఇన్‌జెక్షనిచ్చింది. సూర్యకాంతం సిరెంజ్ లాగేసీ వీధిలోకి గిరవాటేసింది.

"యెప్పుడో ఓరోజునేనూ నీ కింజక్షనిస్తా జాగ్రత్త." అని మెల్లిగా అంటూ వాకిలి దాటింది. కళావతి వాకిలి చప్పుడు కాకుండా మూసింది గడియపైకి పెట్టింది.

లవంగ్ లేచింది షాక్‌నించి తేరుకున్నది.

భలే హిస్టీరియా! నువ్వూ పుచ్చేకవద్దావేం? అన్నది.

'మీకు ముందే వార్నింగిస్తే మీరు వినిపించుకోలేదు. నన్ను గమనించలేదు. అదిపోదు, నోరుమూతబడదు చెయ్యి చేసుకుంటుందిగూడానూ. మా అమ్మమీద సాసర్ విసిరేసింది. అది నుదుటికితాకి పగిలి కన్నుపాడైంటి. మా అమ్మ కంటి డాక్టరు దగ్గర కెళ్ళింది అప్పుడే. యేం చేయనూ దాన్ని సాగ నంపటానికదేమార్గం. ఇంకా రెచ్చిపోతుంది. ఇద్దరం కలిసి లాగినా దాన్ని వాకిట్లోకి తీసికెళ్ళలేం అని ఆయాస పడింది కళావతి మూలగా స్టాండ్‌మీదున్న ఫోన్ మోగింది. లవంగ్ త్వరగా వెళ్ళి అందుకున్నది. విని పెట్టేసింది. కళావతివంక చూసి అన్నది.

మీఆయన ట్రెయినింగ్ అయిపోయిందిట. లండన్‌నుండి వచ్చేస్తున్నారట. పి. యె. చెప్పివుంచేశాడు.

3

జానకీనాథ్ ఆఫీసుకు తయారౌతున్నాడు. అన్నీ అంది స్తున్నది కళావతి. అన్నింతా అందంగా వుంచకపోతే కసురు తాడుభర్త జానకీనాథ్. మనిషనీట్‌గా లేకపోతే మెయిడ్ సర్వెంట్! అని గేలిచేస్తాడు. కనబడనివన్నీ వెతికి అందిం చకపోతే సూటీపోటీ మాటలంటాడు.

థాంక్స్ కళా! త్వరగా వెతికిచ్చావు అడిగినవన్నీ. సాయంకాలం త్వరగా వస్తాను. పిల్లల్ని తయారుచేసి నువ్వు రెడీగావుండు. మనం వెళ్ళేచోట యెలాప్రవర్తించాలో పిల్లలకు నేర్పు. ఇచ్చినవన్నీ అవురావుర్న తినగూడదు. చొక్కా లకు పూసుకోరాదు, కీ బా మని అరవరాదు. అదిహైక్లాస్

హొటల్. నా ఫ్రెండ్ పెళ్ళి చేసుకునివచ్చి విందుయిస్తున్నాడు పెళ్ళికూతురు చాలా మోడరన్. లేసులు బిగించుకుని బూట్లు బ్రష్‌తోరుద్ది లేచాడు జానకీనాథ్. క్రాపుదిద్దుకుని అద్దంలో చూసుకున్నాడు.

చాలాథాంక్సండీ ఇన్విటేషన్‌కీ. పిల్లలకన్నీ నేర్పుకున్నాను మళ్లా మరొకమారు డిసిప్లిన్ రిహార్సల్స్ వేస్తాను. పెళ్ళికొడుక్కీ. పెళ్ళికూతురుకీ కానుకలు సిద్ధంచేసాను. కాని నాదొక చిన్నమనవి. అని ఆగింది. యేమిటది? కుతూహలంకలిగింది జానకీనాథ్‌కి,

యేంలేదు. మీరు మీఅందమైన బంధువు సూర్యకాంతం తో స్నేహంగా వుండద్దు. క్షమించి అలివిగాదామె. తర వాత నన్ను అనద్దు. ఇదివరకు, కొందరికి ముందే చెప్పితే, వాళ్లు వినక జాలిపడి, అవస్థపాలైతే గుండెజాయి చేసుకుని, అసభ్యంగా క్రూరంగాప్రవర్తించి వాళ్ళకి విముక్తి కలిగించాల్సి వచ్చింది. చీటికీ మాటికీ ఓ కొత్తపద్ధతి కనిపెట్టడం కష్టమండీ ! అదినాకుపడక నీరసిస్తాను. సారీసర్, కలక్టర్‌సాబ్ వార్నింగ్ వినండి. రెడ్ సిగ్నల్ చూడండి. అని నవ్వింది కళావతి.

యేదోపాపం, మీంధువనీ, అత్తవారివేపు అమ్మాయి అనీ దయచూపాను. యెర్రని యెండలో, ఆకలిలెక్కచేయకుండా నడిచి వెళ్తూంటే, నాకడుపు తరుక్కుపోయింది. అన్నం తిన కుండా తిరిగేవాళ్లను చూడలేనునేను, అన్నాడు కలెక్టర్ జానకీ నాథ్.

అద్దంలోంచి అవతలి వస్తువును చూసినట్టు చూసింది మొగుడిని. ఆమెతో తిరగాలని ఆశిస్తున్నాడు. అనుకున్నది.

చాలామందివున్నారే అన్నం తిననివాళ్ళూ వాళ్ళందర్నీ కారులో యెక్కించుకుని యింటి దగ్గర దింపుతారా ?

పాపం తిండిపుష్టి వున్నట్టన్నది మీబంధువుకి, కొనిచ్చిన టిఫిన్ కారులోనే తినేసి నవ్వింది. ఐస్వాటరిస్తే సీసాడూ తాగేసింది. పెట్రోలుబంక్ దగ్గర గాస్పట్టించాలని కారాపిస్తే పాపం తానే దిగిపోయింది. చెప్పించుకోకుండా. అతనికోస మెవరోవస్తే జానకీనాధ్ వాకిట్లోకెళ్లాడు.

అందమె ఆనందం అనుకుంటున్నాడు పాపాలభైరవుడు, చాలాచోట్ల యిరికించాడే పాపం, పాపం అంటూ మేడమీది కెళ్లింది పుస్తకాలు బీరువాలో సర్దాలి.

వారంరోజులు జానకీనాధ్ విశ్రాంతిలేకుండా పనిలో మునిగాడు. సల్లాపానికి టైమేలేదు. ఆఫీసూ, ఫోనూ, కాంప్ వెళ్ళి రావాల్సి వస్తున్నది.

రాత్రిభోజనాలైసై బెడ్రూమ్లో వున్నారు. బీరువా తుడిచి గుడ్డలుసర్ది, అరలు తుడిచింది, అఫిషల్ పేపర్స్ వేరే అరలోనూ, పర్సనల్ అనేవి వేరే అరలోనూ సర్దింద్ది. పిల్లలు నిద్రపోయారు. జానకీనాధ్ పేపరుతిరగేస్తూ సోఫాలోవున్నాడు. కళావతియిటుతిరిగిచూస్తే అతని నవ్వు కంటబడింది.

యెందుకు నవ్వుతున్నారు? ఆఫీసులో యేమైనా వింత చూశారా? మరుపు రాలేదా? అన్నది, గుండీలు వూడిపోయిన షర్టుదెచ్చి, సూదీ దారం కత్తెరా తెచ్చుకుని కుడుతూ కూచున్నది,

వింతే మరి, మీ సుందర బంధువు నా ఆఫీసుకొస్తుందని వూహించలేదు, సరాసరి మేడమీద కొచ్చిందెట్లా వచ్చిందో! ప్యూన్ అడ్డగించివుండాలే, అన్నాడు తమలపాకులు నవులుతూ.

టోకరా వేయగలదు, మంచి వర్చసున్నది గదండీ! బుడిబుడి దీర్ఘాలు తీసి అమాయికత్వం నటించి, టీనేజర్ అల్లే నటించగలదు, అందులో వింతేమున్నదీ? ప్యూన్ డంగై వుంటాడు, గొప్పింటి బిడ్డ అనుకుని వుంటాడు, చేయి అడ్డం పెట్టినా నెట్టేస్తుంది, భయంలేదు, తప్పు అనుకోదు, యేం చేసిందాఫీసులో? దారం కత్తిరిస్తు అడిగింది.

అయ్యో కళా! నేనే దిమ్మరపోయినా, నేర్పుగా పంపేయాలని కుర్చీలో కూచోమని పెప్సీ తెప్పించి పుల్లవేసి యిచ్చా ఇంకా తెమ్మని మూడు సీసాలు తాగింది యేక బిగిన, కబుర్లాడుతూ, టిఫిన్ కావాలన్నది, బోండాలు రెండు సోమసాలు రెండూ, పూరీకూర తెచ్చాడు ప్యూను అవన్నీ స్వాహా, ఐస్ వాటరే కావాలన్నది, జానకీనాథ్ నవ్వుతూనే పూర్తిచేశాడు, పొట్ట బరువెక్కింది, నిద్ర వస్తున్నది, పోతాను మరీ యెక్కువ తినిపించావు. నేను బకాసురుడి చెల్లెలినా? తినద్దు అనలేవూ? గుడ్లు పెట్టి చూస్తుంటే దిష్టి తాకదూ? అంటూ లేచింది సమయానికి దేవతలల్లే యిద్దరాడు పోలీసులు పనిమీద వచ్చారు, వాళ్ళ సాయంతో జీప్‌లో యెక్కించి యింటిదగ్గర దింపమని ఆర్డరిచ్చి పంపించా, అది హిస్టీరియా కాదేమో కళా, మానసికమైన వ్యాధేమో, హాస్పటల్లో అడ్మిట్ చేసి మందిప్పించకుండా, తగినంత రక్షణలేకుండా, స్వేచ్ఛగా తిరగనిస్తారేమని ఆలోచించా,

చాలా అందమైన విగ్రహం, మహారాణిలాగా అర్ధరిస్తుంది, బోనీ పెళ్ళి చేయొచ్చుగా.

నయమే యిలాంటి మాటలు నాతో అంటే అన్నారు, వాళ్ళమ్మతోనూ వాళ్ళవాళ్ళతోనూ అనకండి, తాటి ప్రమాణాన లేస్తారు అన్నది, మరో బొత్తాం కుట్టుతున్నది.

తప్పేమన్నానూ, బోనీ యింటివద్దే ట్రీట్మెంట్ యిప్పించవచ్చుగా, ఇపుడు మోడరన్ థెరపీలు వచ్చాయి, బాగౌతుంది, జానకీనాథ్కి డెక్కుపట్టి మంచి నీళ్ళడిగాడు, లేచి వెళ్ళి చల్లని నీళ్ళగ్లాసు తెచ్చి యిచ్చింది, మళ్ళా కుట్టసాగింది దారం యెక్కిస్తున్నది.

మీకూ లోకం జ్ఞానం లేదేమో, ఐయె యస్ పరీక్షకు కూచున్నా, ముక్కున పెట్టి వెళ్ళి జవాబులు వ్రాసి, అడిగిన వాటికి సరిగా జవాబులిచ్చి పాసైనట్టున్నారు, అన్నది కీగంట చూస్తు నవ్వుతున్నది.

జానకీనాథ్ చల్లని నీళ్ళు తాగి గ్లాసు బల్లమీదుంచాడు, అక్కడ పాసై యింట్లో ఫెయిలైనానేమో కళా, ఈ ముడి నువ్వు విప్పాలి, నాకు లాభిస్తుంది, ఉద్యోగమూ అంత తేలిగ్గా లేదులే అన్నాడు, పేపర్ అవతలుంచేసి సోఫాకి చేతులానించి తల వుంచి, సీలింగ్ఫాన్ వంక చూశాడు జానకీనాథ్.

చెప్పటానికి నాకూ బాధేనండీ, ఆమెకి భర్త పోవటమే గాక, పుట్టిన బిడ్డా పదేళ్ళు పెరిగిపోయాడు.

భర్తవంతు ఆస్తికి వారసురాలైంది, పొలమూ, మేడా వున్నాయి, మేడ యిప్పటి ధరల ప్రకారం పది లక్షలు తెస్తుంది, మాగాని, కాలవ పక్కగా పొలమూ అమ్మితే బాగా డబ్బు వస్తుంది, మీరూహిస్తున్న వ్యాధి పేరు బయలుపడిందా, స్మృతికి అని రెండెకరాలిచ్చి తక్కినదంతా అత్తవారు లాక్కుంటారు, లేదా తద్దినాలు పెట్టేందుకు కొడుకుని, సగోత్రీకుడిని తెచ్చి దత్తు చేస్తారు, మా బంధువు అమ్మే హక్కు కోల్పోతుంది, డాక్టరుకు డబ్బు యిచ్చి అది హిస్టీరియా అనీ జన్మతో వచ్చే రకమనీ చెప్పించారు, కురుక్షేత్ర యుద్ధానికి భూమే కారణం, ఇరువాగులవారికీ ఆదాయం కావాలి, ఆమెకి వుండుండి తెలివి వస్తుంది, తన ఆస్తీ డబ్బుకోసమే తనను కాపాడుతున్నారని తెలిసి యింకా నోటికీ, చేతలకూ స్వేచ్ఛ యిస్తుంది, మనమే జాగర్తగా వుండాలి, పక్కదారులు తొక్కి, అన్యాయానికి వెరవని వాళ్ళందరికీ ఆమె మసీ ముట్టుతునే వున్నాది.

విచారంగా చూసి నవ్వుతూ అన్నాడు జానకీనాధ్.

నోటి దురుసే కాదు కళా, ఆమెకి అతిశయమూ అభిజాత్యమూ వున్నాయి, మాటలు వింటుంటే తెలుస్తుంది.

నాకా రెండు మాటలూ కొత్తే, అర్థమూ తెలియదు, పని పూర్తి అయింది, షర్ట్ హేంగర్ కేసి బీరువాలో వుంచింది, కుట్టు సామాను దాచి వచ్చింది.

దగ్గరగా తీసుకుంటూ నవ్వుతూనే అన్నాడు. నన్ను అన్నావుగానీ, నీకూ తెలియనివి వున్నాయి, చాలా అందగత్తెవనీ, తెలివిగలదాన్ననీ అనుకోటం అతిశయం, ఆ స్టైనో యేం

బావుందీ? ఈ ట్రైపిస్టేం బావుందీ, వాళ్ళకి వుద్యోగాలెట్లా యిచ్చారూ? రోజూ వాళ్ళని చూడగలరా, యే విషయాలు మాట్లాడగలరు? అలా అన్నదాఫీసులోనే వాళ్ళ యెదుటే, చాలా గొప్ప యింట బుట్టానూ, గొప్ప యింటి కోడల్ని అనుకోటం అభిజాత్యం, పోనీ బాడీగార్డునో, ఆయానో పెట్టచ్చునే, అన్నా డాలోచిస్తూ.

వాళ్ళకి జీతమివ్వద్దూ? అనవసరం అనుకుంటారు, లైటార్పి పడుకున్నది కళావతి.

## 4

కాన్వొకేషన్కని వచ్చిన బంధువులూ, వచ్చి పోయే ఫ్రెండ్సూ, జానకీనాథ్‌తో పని వున్న వాళ్ళూ, వస్తూ పోతూ యిల్లంతా సందడిగా వున్నది, బంగళా పెద్దదే అని నవ్వుకుంటూ మరో రెండు రోజులుండి పోతున్నారు. సీజన్ మారి పిల్లలు జ్వరాలు తాకి మంచాలెక్కారు. ఓరిమి వెచ్చిస్తు కళావతి నెట్టుకొస్తున్నది. జానకీనాథ్ మధ్యమధ్య విచారంగానూ ముభావంగానూ కనిపిస్తున్నాడు కంప్లెయింటు చేస్తున్నాడు. నిద్రవేళ నస పెడుతున్నాడు.

"మీ బంధువుకి మంచి చెప్తూ వుండమని ఓ మనిషినో, ట్యూటర్నో పెడితే బాగుంటుందేమో కళా? డబ్బు చేతికెందుకి స్తారో? అలా యివ్వగూడదు. పోనీ యేదైనా జాబ్‌లో పెట్టరాదూ

నిద్ర ముంచుకొస్తుంటే ఆవలిస్తు, చిటికె వేస్తు అడిగింది కళావతి యేం చేసిందే? వల్లా ఆఫీసుకొచ్చిందా?

రావటమేమిటీ? కొంగు వేలికి చుట్టుకుంటూ కూడా తిరుగుతుంది. తప్పించుకున్నాననుకో, నేను కనబడలేదనుకో, ఆఫీస్ వరండాలో బెంచ్‌మీద కూచుని ప్యూన్స్‌తో అసభ్యంగా మాట్లాడుతూ, వెయిట్‌చేస్తున్నట్టు చూస్తు కూచునేఉంటుంది. మరీఆలస్యమైతే ఒక ప్యూన్‌ని రమ్మని ఆటోలోయెక్కించి రెస్టారెంటుకితీసికెళ్తుంది. అక్కడ విందూ అంటున్నాడు. అటు చూస్తే కళావతి కళ్లు మూతలుపడినై.

కళా! నువేమీ అనుకోకపోతే, దీనికి విరుగుడు నేనే కనిబెడతా అన్నాడు.

నిద్రలోకి జారిపోతూ కళావతి మెల్లిగా అన్నది.

కనిబెట్టండి.

జానకీనాథ్, కళాను కుదిలిస్తూ పోనీ మరో జిల్లాకు బదిలీ చేయించుకోనా అనడిగాడు.

కళావతి కళ్లు విప్పింది. మంచి నిద్ర చెడిపోవటం వల్ల కళ్లు యెర్రగా ఉన్నాయి.

లాభంలేదు నా స్నేహితురాలు కథ చెప్పింది. అంటూ జోగుతూనే పింగళాంపేకి కథచెప్పి పక్కమీదికి వాలిపోయింది జానకీనాథ్ టూర్ వెల్లాడు. రైలు ప్రమాదం జరిగింది. తక్షణ నివారణ చర్యలు తీసుకోవాలి. వైద్యమూ,తిండీ, ఊరడింపులూ జరగాలి. పోలీసు శాఖా రైల్వేశాఖా, వైద్యులూ, సిబ్బందీ వెల్లారు.

అత్తగారు పొద్దుటే అడిగింది. అమ్మాయీ! నిన్న గుడి కెళ్లివచ్చేప్పుడు పింఛి వట్టించమైంది. పని ఆమె పప్పు రుబ్బ

టమైపొతోంది, అప్పడాలూ, వడియాలూ పెట్టి వెల్తాను, అబ్బాయికిష్టం అన్నీ కొనుక్కోవచ్చనుకో మనం పెట్టుకున్న రుచివేరు కోనీ యింటిదగ్గరే పెట్టి పంపిద్దామంటే యెవరూ అందరు స్నానానికి తయారౌతున్నది.

నాల్రోజులు విశ్రాంతిగా వుండలేరూ అత్తగారూ! ఓపిక తగ్గిపోయె. పెట్టటం మొదలెడితె చాలా పెడతారు?

కాసినే పెడతాలే. వంట బెడదలేదుగా. వంటవాడుండెను సగ్గుబియ్యం కొలిచారా? యెసరు బెడతాడు. అలా నవ్వుతూ అత్తగారు వాకిలివేపువెళ్లబోయింది. యెదురుగా సూర్యకాంతం వాకిలికి నిండుగా నిలబడి నవ్వుతూ కనిపించింది. అత్తగారు వెలవెలబోయింది. కళావతి తలెత్తి చూసింది. సూర్యకాంతం తాపీగా లోపలికొచ్చి, నేలమీదకూచున్నది. చేతిలోని పెద్దసంచీ గోడకానించింది. దానిలో ముఖ్యమైన సామానున్నది. అలంకారం చేసుకునేవీ, మరో చీరా, జాకెట్టు, టవల్.

యేమిటి మాట్లాడుతున్నారు నేను రాగానే భయపడతారేం మీరంతా? నేనేం పులినా? అని నవ్వింది.

'పులైనా బాగానే వుండు.' అన్నదత్తగారు.
గదుల్లోంచి తక్కిన బంధువులొచ్చి కూచున్నారు.

"జానకీ యేదే కళా? ఆఫీసుకెళ్తే లేదే? దవాలీ బంటోత్తు ఫ్యాను జవాబివ్వలేదు కోర్టు నూకేవాడు దూరంగా తొలగిపోయాడు. మల్లా నవ్వింది.

ఆడబడుచు అయే ఒకమ్మాయి అడిగింది.

ఆఫీసుకెందుకెల్లా? సూర్యకాంతం? పెళ్లి చేసుకున్నామనీ నీకు యిల్లు కొనిపెట్టాడనీ, కావాల్సినంత డబ్బిస్తున్నాడనీ సంతోషంగా చెబితివే. నీ యింటిలోను వుండచ్చుగా. అక్కడికే వస్తాడు జానకీనాథ్." అప్పడాల పిండి కలుపుతున్నది అడబడుచు.

"రాలా! మోసం జరిగింది. ఆ పేళ్లి అనెదే నాటకంట, అదీ బాగానె వున్నదనుకున్నా, పురోహితుడు వేషగాడుట, కోచింగ్ సెంటర్ గోపాలాచారిని, అందగాడనీ, డబ్బున్నదనీ అనుకూల నాయకుడనీ పెళ్లాడుదామనుకుంటుండగా వాడు కాస్త బస్‌లో వెలుతూ గోదావరిలో బస్సు ప్రమాదంలో హరీమన్నాడు. కోచింగ్ సెంటర్ మూసేశారుట. యస్సైని తానె ప్రపోజ్ చేశాడని, మనవాడేనని, ఆదర్జా, హోదా, యూనిఫామ్ అన్నినచ్చాయని మాటిద్దామనుకున్నా. ఆ యస్సైని ఎన్‌కౌంటర్‌లో ఢాం అన్నాడు. నక్సల్సు గుండు వాడిగుండెల్లోంచి దూసుకుపోయిందిట. అని విరగబడి నవ్వింది.

అంత నవ్వెట్లా వస్తుందో! అనుకొన్నది మరో అడబడుచు

క్రిమినల్ లాయర్ గౌరీశంకర్ నా చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నాడు మారుతీ డీలక్స్ కారు నాస్వంతానికి వాడుకోమన్నాడు పెద్ద రాబడి ద్వితీయమైతేనేం అనుకున్నా, రెండో వెడ్డింగ్ ప్లస్ రెండో పెళ్లి కలిపితే నాలుగో సివిల్ మారేజ్ అవుతుందని సంతోషించా, వాడి మారుతీకారు ఆర్టీసీ బస్సుకి ఢీ కొట్టింది ఆర్టీసీ డ్రైవరు సైక్లిస్టుని తప్పించబోయి వశం తప్పి మారుతిని ఢీమన్నాడు, వివరాలన్ని ఫొటోలతోసహ దినపత్రిక లోపడితే చదివాను, ఇంకా నయం మారుతీ చూసి వాడిని కట్టు

కున్నాగాదు, రెండోసారి విడోపై నా రోగం కుదిరేది మళ్లి పెద్ద గానవ్వుతున్నది,

పెద్దాడబడుచు పడెన్ బ్రేక్ వేసినట్లన్నది

అందుకే యిహ యోగం లేదని తెలుసుకుని పెళ్లి ఊసెత్తకు, మగవాడిని తలచుకోకూ, మా తమ్ముడిని బతికి ఉండని వాళ్ళమ్మ కడుపు చల్లగా పదికాలాలపాటు నలుగురిని అదుకొనే వాడిని బతికి ఉండని అన్నది,

సూర్యకాంతంకోసం వెదుకుతూ అమె ఆత్మీయులొచ్చారు

ఇక్కడున్నావా సూరిడూ? నీ కోసం ఊరంతా గాలిస్తున్నాం, నీ రైతు యమ్ ఓ పంపాడు, వచ్చి సంతకంచేసి తీసుకో, నీ మేడలో అద్దెకున్న అఫీసరు క్లర్కద్వారా అద్దెపంపాడు, అదీ వసూలు చేసుకోవాలి లేచిరా అని లాగి లేవదీశారు అమె సంచీకూడ పట్టుకెళ్లారు

5

జానకీనాథ్ తన ఆఫీస్ పనితో సతమతమౌతూ, ఫంక్షన్స్ కీ వివజీలను రిసీవ్ చేసుకోవటానికి వెళ్తూ హిస్టీరియాచే యితరులను హర్ట్ చేస్తున్నామెను తప్పించుకోవాలని ప్లాన్ మీద ప్లాన్ వేస్తున్నాడు ఫూల్ ప్రుఫ్ పథకం వేయాలి, ఇన్ని విధాలుగా మెదడు వేడెక్కుతుంటె పరాకు యెక్కువయింది ఆఫిస్ స్టాఫ్స్ ఫ్యూన్లు హెచ్చరిస్తుంటే పన్లు పూర్తిచేసి యింటికి చేరుతున్నాడు

ఇంట్లో కళావతిని విసిగిస్తూ ప్రశ్నలేస్తాడు. కళావతి భోజనం పెట్టింది. అంత డల్‌గా అయిపోయినారేం? ఒంట్లో

బాగాలేదా? పనియెక్కువైందా? పోనీ శలవు పెట్టరాదూ. విశ్రాంతి అవసరమేమో మీకు? పోనీ యేదైనా యాత్ర చేస్తారా? యేమి పండాలో గూడా గమనించటం లేదు. పిల్లల్ని కసురుతున్నారు.

శలవు పెడితే లాభం లేదు కళా! ఇంకా నష్టం.

యెందుకనీ? వడియాలూ అప్పడం వేస్తూ అడిగింది.

నువ్వు చెప్పినకథ హిస్టీరియా సుందరికి సరిపోదు తరుచూ వస్తున్నది. సిగ్గూ బిడియం గుర్తు లేవేమో. పార్కుకి వచ్చింది. తెలిసిన వాళ్ళక్కడ లేరుగదా అని న్యూసెన్సు కేసు పెడతాను అన్నాను నీవంటివాళ్ళను చాలామందిని చూశాను. అని చెయ్యితిప్పింది నిర్లక్ష్యంగా. స్టూడెంట్స్ వస్తున్నారని వెళ్ళిపోయినా. ఆఫీసులోనూ విసిగిస్తున్నది. డాక్టర్ చెప్పినట్టు మెడిసిన్ తీసుకోకపోతే జైల్లో పెట్టిస్తా అన్నాను. జానకీనాథ్ చెయ్యి కడుక్కుని టవల్‌తో చెయ్యితుడుచుకుంటూ నవ్వుతూ అభినయించాడు. నువ్వు నా మొగుడివా? నీకు నామీద అధికారమున్నదా? అని నడుమున చెయ్యుంచుకుని చాలా దగ్గరగా వచ్చింది. సమయానికి డి యమ్ వో సావిత్రిమ్మ వచ్చింది.

సావిత్రిమ్మ ప్రశ్నార్థకంగా నావంక చూసింది. నేను తల వూపాను. డాక్టర్ సావిత్రిమ్మ సూర్యకాంతం రెక్క పట్టుకుని దూరంగావున్న బల్లమీద కూచోబెట్టింది. పక్కనే కూచుని వీపుమీద రాస్తూ అన్నది.

మీరు కొన్నాళ్లు దేశాటన చేసిరావాలి. నేను మీతోకూడా వచ్చి మనదేశంలో చూడదగ్గవి గుళ్లూ గోపురాలూ, పుణ్య స్థలాలూ చూపిస్తాను. మీకు బాలెన్స్‌డ్ మైండ్ వస్తుంది. మెదడుకు మంచీచెడూ చెప్పే సర్క్యూట్స్ పనిచేయటంలేదు. అవి బాగవుతై అన్నది.

సూర్యకాంతం ఆవిడను విదిలించి నిలబడి చేతులాడిస్తూ అన్నది. జానకీ యిక్కడుండగా నేను దేశాటనెందుకు చేయాలి ఆఫీసర్‌గాదూ? అన్నీ వాడే చూడాలి, నువెందుకూ నావెంట? పిచ్చికుదురుతుందనేనా వేరేమాటల్లో చెపుతున్నావూ? నీకే పిచ్చి. నీ మొగుడికి పిచ్చి, నీపిల్లలకి పిచ్చి. అని రెచ్చిపోతుంటే సావిత్రమ్మగారి వెంటవచ్చిన నర్సులిద్దరూ, గట్టిగా పట్టుకుని, ఆవిడవచ్చిన జీప్‌లోకూచోబెట్టి డ్రైవర్‌తో హాస్పిటల్‌కి పోనీ అన్నారు. కళా, సావిత్రమ్మ మెల్లిగాలేచి యెందుకు అడ్మిట్ చేయరూ? అని సీరియస్‌గా చూస్తు అడిగింది.

తానుభోజనం చేయకుండా యిదంతా వింటున్నకళావతి భయపడి పోయింది.

అయ్యో! నిజంగా అడ్మిట్‌చేసారా? మానసిక వ్యాధులు కుదుర్చే వైద్యశాలలోనేనా? నేను మీకు సవిస్తరంగా చెప్పానే అది హిస్టీరియా యే.

అడ్మిట్ చేయద్దని ఫోన్‌చేయరూ? ఆ తీసికెళ్ళింది ప్రభుత్వ వుద్యోగులు. ఆమెను అడ్మిట్ చేయగానే ఆ హిస్టీరియా వల్ల లబ్దిపొందేవారు నష్టపోతారు. వాళ్ళ ఇన్‌కమ్ బంద్ అవుతుంది

నిన్నెవడదిగాడు ? నీ కెవడధికార మిచ్చాడు ? అలా యింటి మీదికి దాడిచేస్తారు. ఇంక నువే కక్కాలి, నువే కారణం అంటారు, అది హిస్టీరియాయె. ప్రమాద కరమైనది గాదు. నేనే పోయి విడిపిస్తా. అంటూ వెళ్ళబోయింది. కలవరపడి చెప్పులుగూడా యెక్కించుకోలేదు.

జానకీనాధ్ అడ్డువెళ్ళి భార్యను పట్టుకున్నాడు.

కళా ! భయపడకు, నువ్వు చెప్పేది అర్థమైంది. ఫోన్‌చేసి అడ్మిట్ చేయద్దనీ ఇంటిదగ్గర దింపమనీ చెప్తా డాక్టరమ్మకి. రా విందువుగాని రా. అని వూరడింపుగా వీపుమీద రాస్తు ఫోనువేపు తీసి కెళ్లాడు.

((((()))))